www.suryaa.com
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం 1 ఏప్రిల్ 2024
పేజీలు : 8

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లిఖార్జున స్వామి కళ్యాణం

### పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి31): మండలంలోని సుభాన్ పూర్ గ్రామంలో యాదవసంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లిఖార్జున స్వామి కళ్యాణం అంగరంగ వైభ వంగా నిర్వహించారు.మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కళ్యాణంలో రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, హన్మగళ్ల చంద్రయ్య, రాజునాయక్, అంబయ్యయాదవ్, నర్సింహ్మయాదవ్ , పెద్దగొల్ల బొల్లు పర్వతాలు యాదవ్,చిన్న గొల్ల రాజు, సుభాన్‌పూర్ మాజీ సర్పంచ్ పద్మపాండు, మంత్రి రాజేష్, శ్లీవారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి,పరిగి రాఘవేందర్‌రెడ్డి, కంది రమేష్, ప్రభాకర్ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత టైల్స్, సానిటరీను సద్వినియోగం చేసుకోవాలి





### -మోకిలలో టైల్స్, సానిటరీ షోరూం ప్రారంభించిన మంత్రి

శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్(మార్చి 31) : అత్యధునిక సదుపాయాలతో మోకిలలో ఏర్పాటు చేసిన చరిత టైల్స్, సానిటరీను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని ఆదివారం మోకిలలో నిర్వాహకులు చెన్నారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన చరిత టైల్స్, సానిటరీ షోరూంను ఆదివారం ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రోజురోజుకు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మోకిలలో కార్పోరేట్ స్థాయి షాపులు పెట్టడానికి వ్యాపారస్తులు ముందుకు వస్తున్నారని, నగరంలో ఎక్కడలేని విధంగా మోకిలలో చరిత టైల్స్, సానిటరీ షాపును ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. నాణ్యమైన వస్తువులు అందించి వినియోగదారుల మనన్నలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం, ఎమ్మెల్యే శిల్పచక్రపాణిరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా ప్రతాప్‌రెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, నాయకులు పట్లోళ్ల నరసింహారెడ్డి, జాగ్వార్ గ్రూప్ తెలంగా, ఆంధ్రప్రదేశ్ హెడ్ అభిజిత్‌సింగ్, సూర్య ఇంటర్నేషనల్ ఎండీ పెండ్యాల హరినాథ్‌బాబు, హర్డ్‌వేర్ జోనల్‌మేనేజర్ వదిరాజ్ పి.ఆశ్రిత్, హర్డ్‌వేర్ జోనల్ మేనేజర్ వాణిశ్రీ సెగు, అయ్యప్పరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్నికలలో...ఫిర్యాదులకు

# సీ - విజిల్ యాప్

- పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా
- వంద నిమిషాల్లోనే చర్యలు
- మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 31)ః లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగస్తోందని, డబ్బు, మద్యం పంపిణీపై నిఘాకు, కోడ్ ఉల్లంఘన, అధికార దుర్వినియోగాన్ని అరికట్టడం, ఓటర్లను ప్రలోభ పెట్టే రాజకీయ పార్టీలు ప్రయత్నాలను అడ్డుకునేలా సమాజంలోని ప్రతీ పౌరుడిని భాగస్వామ్యం చేసేం దుకు ఎన్నికల సంఘం సీ - విజిల్ యాప్‌ను రూపొందించిందని మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు ఈ యాప్ ద్వారా ఒక్క క్లిక్‌తో నేరుగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు పం పిం చొన్నారు. ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో 2018లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఈయాప్ ను ఉపయోగించారని తెలిపారు. అప్పుడు మంచి స్పందన రావడంతో ప్రస్తుత ఎన్నికలోనూ వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మిగతా 3లో

## కందుకూరులో పోలీస్ ప్లాగ్ మార్చ్



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చ్ 31): కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేదునూరు, బాచుపల్లి, పులిమామిడి,ధన్నారం, చిప్పలపల్లి గ్రామాలలో ఆదివారం సిఐఎస్‌ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలతో కందుకూరు పోలీసులు కవాతు నిర్వహించినారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... రాబోయే లోక్ సభ ఎన్నికల్లో గ్రామ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దని, అరాచక శక్తుల తో అప్రమత్తంగా ఉండి శాంతి విధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరినారు. కవాతులో కందుకూరు ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ ఎస్ఐ సైదులు, సిఐఎస్‌ఎప్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ జవాన్లు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### మెజార్టీ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎమ్మెల్యేల పిలుపు



తాండూరు మేజర్ న్యూస్ (మార్చ్ 31)ః చేవెళ్ల పార్లమెంట్ నియోజకవ ర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించు కోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాండూరు, పరిగి ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్ లో ఆదివారం నాడు నియేజక వర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల పథకాలను అమలు చేస్తుం దని అన్నారు. తనను గెలిపించిన మాదిరిగానే ఎంపీ ఎన్నికల్లో కుడా మెజార్టీ నీ సాధించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పరిగి ఎమ్మెల్యే మరియు జిల్లా పార్టీఅద్యక్షుడు అయిన రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లోని తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ అసెంబ్లీ సెగ్మెంట్ ల నుండి మెజార్టీ నీ సాదిద్దం అని ఆయన చెప్పారు. అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... తన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల పథకాలను అమలు చేయడంతోనే పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత, నేతలు మురళీ కృష్ణ గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, లక్ష్మారెడ్డి , రవి గౌడ్, సురేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, నగప్పా, మున్సిపల్ ఛైర్మన్ స్వప్న, కౌన్సిలర్స్ నీరజ బాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, తదిత రులు పాల్గొన్నారు.

# నార్సింగిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు
- అధికారులు, ప్రజా ప్రతినిధుల వైఖరిపై మండిపడుతున్న జనం
- ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్
- నిర్మాణాల వెనుక ప్రజా ప్రతినిధుల వర్గం
- ఒకరిపై ఒకరు మున్సిపల్, హెచ్‌ఎండీఏ అధికారుల ఆరోపణలు
- స్వయంగా చైర్మెన్ అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారంటూ స్థానికుల విమర్శలు



60 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టిన దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : నార్సింగి మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిధుల హవా నడుస్తుంది. ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా టౌన్‌ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. 111 జీవోలో జోరుగా నిర్మాణ పనులు జరుగుతున్నా అడ్డుకోరు, ఒక వేళ పనులు అడ్డుకునేందుకు అధికారులు అక్కడికి చేరుకోగానే స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఫోన్లు రావడంతో అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. 111 జీవో అనుమతులు లేకుండానే నిర్మాణాలు పూర్తవుతున్నాయి. వార్త పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చినా అధికారులు అక్కడికి పోరు. అక్కడ నేతలు ఎంత చెబితే అంత.. వారిదే అధికారం కావడంతో నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టడానికి వెనుకాడుతున్నారు. వారి మాట వినకపోతే అంతే అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే నిర్మాణాలకు కోట్ల రూపాయలు ధరలు పలుకుతున్నాయి. ఈ క్రమంలో మున్సిపాలిటీలో పరిధిలోని గౌలిదొడ్డి వెళ్లే ప్రాంతంలో 111 జీవోలో అక్రమ నిర్మాణాల జోరు మాత్రం కొనసాగుతుంది. నిర్మాణదారులకు స్థానిక ప్రజా ప్రతినిధులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ చైర్మెన్ స్వయంగా 60 గజాల స్థలంలో 5 అంతస్తుల బహుళ నిర్మాణం చేపట్టి ఔరా అనిపించారు. ఈ స్థలాలను గతంలో ఇళ్లు లేని పేదలకు కేటాయిస్తే అధికారం ఉందనే ధీమాతో అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ నిర్మాణాల వెనుక మున్సిపాలిటీలో ఓ కీలక నేత స్వయంగా సహకరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు అక్రమ నిర్మాణాలకు అనుమతులను మేము ఇవ్వలేదంటే మేము ఇవ్వలేదని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ అధికారులు ఆరోపణలు చేస్తుండటం గమనార్హం.

నిబంధనలు పాటించకపోయినా..!

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని క్యూ సిటీలో అక్రమంగా నిర్మిస్తున్న జీ ప్లస్ 2 అనుమతులు తీసుకొని, ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. దీనికి తోడు సెల్లార్ తీసి సెట్ బ్యాక్‌లు లేకుండానే నిర్మాణాలను చేపడుతున్నారు. అయినా నిర్మాణాదారుడికి నార్సింగి టౌన్‌ప్లానింగ్ అధికారులు అండగా నిలిచి సహకరిస్తున్నారు. అధికారులు నిబంధనలు తుంగలో తొక్కడానికి అమ్యామ్యాలు తీసుకున్నట్లు స్థానికుల ఆరోపణ. దీంతో పాటు క్యూ సిటీలో పదుల సంఖ్యలో ఉంటాయని, అయినా వాటిని కూల్చివేయడానికి



క్యూ సిటీలో నిర్మాణ దశలో బహుళ అంతస్తుల నిర్మాణం

అధికారులు జంకుతున్నారు. 200 గజాల్లో 8 అంతస్తుల నిర్మాణాలు చేపట్టి రెసిడెన్సీ హాస్టల్స్‌కు అద్దెకు ఇచ్చి లక్షల్లో సంపాదిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగితే అందులో ఉండేవారి పరిస్థితి ఏంటని స్థానికంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాల పట్ల అధికారుల మౌనమేలా..?

నార్సింగి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల గురించి అధికారులు తెలిసి మౌనంగా ఉంటున్నారా లేక తెలియక వదిలేస్తున్నారా తెలియడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. తీసుకునే అనుమతులకు, చేపట్టే నిర్మాణాలకు ఎక్కడ పొంతన ఉండటం లేదని వారు మండిపడుతున్నారు. నోటీసులు ఇవ్వాలన్నా, చర్యలు తీసుకోవాలన్నా అధికారులు పూర్తిగా జంకుతున్నారని విమర్శ. నిబంధనలు పాటించాల్సిన చైర్మెన్ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ 60 గజాల స్థలంలో 5 అంతస్తుల బహుళ నిర్మాణం చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ఏసు పునరుద్దాన వేడుకలు

**- సైన్స్‌కు కూడా అర్థం కానిది ఏసు పునరుద్దానం - మొయినాబాద్ మెథడిస్ట్ చర్చ్ డిస్టిక్ సూపర్డెంట్ విజయ రావు**



మొయినాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 31) :ఏసుక్రీస్తు సర్వలోక పాప పరిహారార్థమై ఈ లోకంలో మానవరూపం దాల్చి మరణించి మూడవరోజు తిరిగి మహిమ శరీరంతో లేచిన నిజ దేవుడు ఏసుక్రీస్తు అని ఇది వేల సంవత్సరాల నుండి సైన్స్ కూడా అర్థం కాని ఏసుక్రీస్తు వునరుద్దాన దినమని రెవరెండ్ పాస్టర్ కిషోర్ కుమార్ అన్నారు ఆదివారం మండలంలోని క్రైస్తవులందరూ యేసు వునరుద్దాన దినాన్ని వురస్కరించుకొని జరువుకున్నారు మండల పరిధిలోని కనకామామిడి చౌరస్తాలో గల ఈస్టర్ సిలువ గుట్టపై ఏసుక్రీస్తు వునరుద్దాన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగ ఈ కార్యక్రమానికి రెవరెండ్ పాస్టర్ కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన క్రీస్తు వునరుద్దానన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ యేసుక్రీస్తు ఈ లోకంలో సర్వ మానవాళి చేసిన పాపాల నుండి విముక్తిని చేసేందుకే సిలువలో మరణించి తిరిగి మూడవ రోజు లేచాడని ఆయన నేర్పిన శాంతి సమాధానమే ఈరోజు ప్రజలు అనుసరిస్తున్నారని అన్నారు మెథడిస్ట్ చర్చ్ జిల్లా సూపర్డెంట్ మాట్లాడుతూ బైబిల్లు ఈ ఈ లోకంలో మానవుడు ఎలా జీవించాలో సమాజం పట్ల ఎటువంటి బాధ్యతలు కలిగి ఉండాలో నేర్పించింది తప్ప చెడు మార్గాన్ని ఎప్పుడు నేర్పించలేదని అన్నారు క్రైస్తవులు ఈ సమాజం పట్ల బాధ్యత కలిగి జీవిస్తారని ఎవరికీ కీడు చేసే ఉద్దేశం ఉండదని అన్నారు క్రీస్తును పోలిన వారై సమాజం పట్ల ప్రేమ శాంతి సమాధానాన్ని మాత్రమే క్రైస్తవ సమాజం ఈ లోకానికి నేర్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కనకమామిడి చర్చి సంఘ సభ్యులు గ్రామ వార్డు సభ్యులు రాజు ఎమ్మెస్ రత్నం మై సన్ రవి మై సన్ పీటర్ యాదయ్య గణేష్ మొయినాబాద్ చర్చి సభ్యులు షాబాద్ దర్శన్ సునీల్ కుమార్ సుభాష్ షాబాద్ రాజు షాబాద్ ప్రవీణ్ ప్రశాంత్ పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నుంచి భారీ మెజారిటీ : కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : పార్లమెంట్ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని రాజేంద్రనగర్ ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్‌కుమార్, బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణలు అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో ఎంపీ రంజిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం, ఎలక్షన్ కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఎంపీగా రంజిత్‌రెడ్డి తిరిగి గెలుపొందేందుకు శ్రమించాలన్నారు. అంతేకాకుండా స్థానికంగా నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీకి వివరించారు. వెంటనే వాటర్ మేనేజర్‌తో ఆయన ఫోన్‌లోమాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపురం టింకురెడ్డి, అమీన్, శేఖర్, ప్రేమ్, శ్రీనివాస్, నాగేష్, పాండు, నరేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**భక్తులు చెల్లించిన మొక్కులు ఒక లక్ష 30 వేల 300**



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 31): అల్మాస్గూడలో శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు ఒక లక్ష 30 వేల 300 రూపాయలు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ లో శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బోయపల్లి రాఘువేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సంరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పలు భక్తులు వారు మొక్కులను ఒక లక్ష 30 వేల 300 రూపాయలగా లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు దిండు శ్రీనివాస్ గౌడ్, రామిడి సుభాష్ రెడ్డి, పదెడ్ల నరసింహారెడ్డి రామిడి మహేందర్రెడ్డి, కోశాధికారి పగడాల మురళి, తిరుమల గౌడ్, సాయి కాంత్ వినోద్,నాగేందర్, వెంకటరెడ్డి, భాస్కర్, లక్ష్మమ్మ, మధు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను డీ కొట్టిన డీసీఎం పారిశుధ్య కార్మికులకు గాయాలు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 31) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ గ్రామాల నుండి ఉదాయాన్నే తమ విధులకు ఎనిమిది మంది పారిశుధ్య కార్మికులు బయలుదేరి వస్తుండగా శంషాబాద్-కిషన్‌గూడ వద్ద మార్గమధ్యలో కార్మికులు ప్రయానిస్తున్న ఆటోను వెనకాల నుండి డీసీఎం డీకొట్టింది. అందులో పి.నిర్మల, హంసమ్మ, డి.మాధవి, ఈ ముగ్గిరికి మూగదెబ్బలు బలంగా తగలంతో శంషాబాద్లోని సన్‌రైజ్ ఆస్పత్రికి తరళించారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసి కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి సన్‌రైస్ ఆస్పిటల్కి చేరుకుని చికిత్స పొందున్న బాదితులను పరామర్శించారు. ఈ ఘటనకు కారకులైన వారిపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ఎఫ్ఏ కే.అనిల్ కుమార్, వి.రాజు, ఎన్.అశోక్, పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న తీగల అనితారెడ్డి

# ప్రజల్లో కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు నాగారం చైర్మన్ చంద్రారెడ్డి

● మల్కాజిగిరి పార్లమెంట్‌లో బరాబర్ ఎగిరేది కాశయపు జెండానే... ● బీఆర్ఎస్‌కి బైబై చెప్పి ఈటెల సమక్షంలో బీజేపీలో చేరిన నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి







కీసర, మేజర్ న్యూస్: ఉమ్మడి కీసర మండలంలోని ప్రజల్లో అసలైన కమిట్మెంట్ ఉన్న నాయకుడు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాత్రమేనన్ని మల్కాజిగిరి పార్లమెంట్ భాజపా అభ్యర్థి ఈటెల రాజేందర్ తెగేసి చెప్పేశారు. రాజకీయ పరిణామాలు రాష్ట్రంలో ఎన్నిమారిన నమ్మిన ప్రజల కోసం నమ్ముకున్న గులాబీ పార్టీ కోసం పనిచేసిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి విధానంతో నేడు నిరాశతో చంద్రా రెడ్డి కమలం కుటుంబంలో ఒక్కడిగా మారడం జరిగిందని అన్నారు. మల్కాజ్గిరి గడ్డ.. కాషాయానికి అడ్డా , మోదీ పాలనలోనే దేశం సుభీక్షంగా ఉందని, ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీపడుతుందంటే ఈ ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ రాక్షస పాలనలో రైతులకు సరైన కరెంటు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని, రైతు ఆత్మ హత్యలు పెరిగిపోతున్నాయని, రైతులకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతుంటే గేట్లు తెరిచామని కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మాల్కాజ్గిరి కి అండగా ఉంటానని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరోజు ప్రజలకు మొహం చూపించలేదని, అలాంటి వ్యక్తి తనపై దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. మల్కాజ్గిరి ప్రజలంతా కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని మారుతి గార్డెన్లో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో భాజపాలో చేరారు. నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ లతో పాటు మున్సిపల్ వ్యాప్తంగా 1,000 మంది భారాస, కాంగ్రెస్ నాయకులు భాజపాలో చేరారు. వీరికి ఈటల రాజేందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కొంపల్లి మోహన్, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ.. బీజేపీ అవలంబిస్తున్న విధానాలు తమని ఆకర్షించడంతో.. పార్టీలోకి వచినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాముఖ్యత ఇస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్, కౌన్సిలర్ లక్ష్మి, యువ నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెనగాల మధుసూదన్, నాయకులు, యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## మేడ్చల్ సీఐ అద్దాని సత్యనారాయణ




మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 31) :త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నియమావలిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ప్రకారం రూ.50 వేల కంటే ఎక్కువ నగదు దొరికినట్లైతే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సరైన ఆధారాలు తనిఖీలు నిర్వహించే అధికారులకు చూపించి సహకరించాలన్నారు. మండలంలోని గ్రామాలలో ప్రజలకు ఎన్నికల కోడ్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో శాంతి భద్రతలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని అలాంటి ఓటు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. మరీ ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అందుకు తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ తెలిపారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

## – ఐడియా ఎస్టేట్ యాజమాన్య కమిటీ సభ్యులు బి.పవన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పవన్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 31) : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నోజిగూడ ఐడియా ఎస్టేట్స్ యాజమాన్య కమిటీ సభ్యులు బి.పవన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఐడియా ఎస్టేట్స్ యాజమన్య కమిటీ సభ్యులు బి.పవన్ రెడ్డి తన తండ్రి మదుసుధన్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలలో ఏర్పాటు చేసిని ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల గురించి ఆరాతీసినప్పుడు గురువులు కాకుండా సద్గురువులు ఉన్నారని తెలిసిందని, గురువులు కేవలం పాఠాలు బోధించడం వరకే చేస్తారు. కాని సద్గురువులు పాఠాలతో పాటు విద్యార్థులను అన్ని రంగాలలో ఉత్తములుగా తీర్చిదిద్దుతారని గుర్తు చేశారు.

రోటరీ క్లబ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని, సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐడియా ఎస్టేట్స్ యాజమాన్య కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి మీనాక్షి, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయుడు నర్సింహా యాదవ్, రోటరీ క్లబ్ సభ్యులు భరత్, వంశీ, శ్రీనివాస్, గణేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పవన్ రెడ్డి కుటుంబ సభ్యులు.

# ఎన్నికలలో... పిర్యాదులకు సీ - విజిల్ యాప్

మొదటిపేజీ తరువాయి...

వంద నిమిషాల్లోనే...

స్మార్ట్‌ఫోన్‌లో గుగూల్ ప్లే స్టోర్ నుంచి సీ–విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో వివరానుల నమోదు చేసుకోవాలి. ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫొటో లేదా వీడియో తీసి దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధుల ఫొటోలు, ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయొచ్చు. సీ–విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు పూనుకుంటుంది. యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను ఈసీ గోప్యంగా ఉంచుతుంది.

వెంటనే చర్యలు తీసుకుంటాం:

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై ప్రజలకు, అధికార యంత్రాగం అవగాహన కల్పిస్తుంది. ఈ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకుంటాం. ఎన్నికల అక్రమాలపై సీ–విజిల్ యాప్‌తోపాటు 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు సి – విజిల్ యాప్ ద్వారా 13 కేసులను పరిష్కరించడం జరిగింది.

## కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మి నారాయణ

# కాంగ్రెస్‌లో చేరికకు సర్వం సిద్ధం

● ఎంపీపీ ఇంట్లో మేడ్చల్ ముఖ్య నేతల సమావేశం
● పార్టీలోకి రావాలని ఆహ్వానం
● అవినీతి పరులకు కాంగ్రెస్‌లో చోటు లేదు
● టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



కీసర,మేజర్ న్యూస్:గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారందరికీ కాంగ్రెస్ పార్టీలో చోటు లేదని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్, టిపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎంపీపీ ఇందిర, శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ తన అనుచర వర్గంతో భారాస గులాబీ పార్టీ కి బై బై చెప్పి  కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం చీర్యాలలోని ఎంపీపీ నివాసంలో జరిగిన కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ టిఫిన్ పే చర్చ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో భారాస నుంచి కాంగ్రెస్‌లోకి భారీ సంఖ్యలో చేరికలు జరుగుతున్నాయన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోగా కాంగ్రెస్ బలోపేతమై మల్కాజిగిరి ఎంపీ సీటును తిరిగి కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో భారాస కనుమరుగై కేవలం కాంగ్రెస్, భాజపా రెండు పార్టీలు మాత్రమే ఉంటాయన్నా రు. కీసర మండల ఎంపీపీతో పాటు గులాబీ నేతలు పెద్ద ఎత్తున్న ఏప్రిల్ 5,6 తేదిలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని భవిషత్ మేడ్చల్ లో బలమైన శక్తి కాంగ్రెస్ మాత్రమేనని తెలియజేశారు. మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు మహేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగభూషణంగుప్త, ముండల శాఖ అధ్యక్షులు కొల కృష్ణాయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, పండుగ కవిత శశికాంత్, నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి, బర్లపాటి జయరాం, జూపల్లి రవి, శ్రీహరిగౌడ్, జనగం మహేంద్ర భూపతి, మంకి రాజు, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు  తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలి



▶▶ పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుంది

▶▶ కుర్మిద్ద ఎంబి కర్మెల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్

▶▶ కుర్మిద్దలో నిరాడంబరంగా ఈస్టర్ వేడుకలు

యాచారం మేజర్ న్యూస్ (, మార్చి 31 ) : ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని పాస్టర్ కె.దినాకర్ అన్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబి కర్మెల్ ప్రార్ధన మందిరంలో ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక సంఘ పాస్టర్ కె.దినాకర్ ఆధ్వర్యంలో ప్రార్ధనలతో, సంకీర్తనలతో చర్చ్ మారుమోగింది. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామునే సిలువ గుట్టకు వెళ్లి పాటలు, ప్రార్ధనలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. అనంతరం సంఘ దేవాలయంలో సంఘస్థులు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ... మానవాళి పావుముల నిమిత్తం మరణించిన మూడవ రోజున మృాఎత్యుంజయుడై లేచిన రోజునే ఈస్టర్ వేడుకలు జరువుకుంటారని తెలిపారు. గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసి మూడవ రోజైన ఆదివారం వునరుత్థానుడై సజివుడుగా మృాఎత్యువును గెలిచి తిరిగి లేచాడని చెప్పారు. ఏసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందున వలన మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడన్నారు. ప్రేమ, సహనం శాంతిని పంచిన కరుణామయుడు ఏసుప్రభువు అని, ఆయన ప్రేమా స్వరూవుడని తెలిపారు. సమస్త మానవాళికి ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడని కొనియాడారు. సర్వమానవాలి మనుగడ కోసం ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని ఏసుక్రీస్తు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలువునిచ్చారు. ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ నమ్ముకొని యేసును ఆరాధించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడుస్తూ ఇతరుల పట్ల క్షమాగుణం, పరోపకారం, ప్రేమ, దయ కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు వునరుత్థానమే లోకానికి మహా గొప్ప దినం అన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు. పాపక్షమాపణ కోసమే ఏసుక్రీస్తు సిలువ మరణం పొందారని కొనియాడారు. సమాజంలో శాంతిని సౌభ్రాతృాఎత్వాన్ని నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోధనలు మానవులంధరూ అనుసరించదగినవన్నారు. ఏసుక్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించచాడని, ఆలాంటి త్యాగ మూర్తిని స్మరించుకోవడం శ్రేయస్సుకరం అన్నారు. ప్రతి రోజు బైబిల్ చదవడం ద్వారా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుందన్నారు. అనంతరం ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ ఈస్టర్ వేడుకల్లో సంఘస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**-మూడోసారి దేశానికి ప్రధాని మోడీయే -దేశానికి మోడీ పాలన శ్రీరామరక్ష -కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -400సీట్లతో దేశంలో మళ్లి బీజేపీదే అధికారం -బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) ః

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, మూడవ సారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీకి, నరేంద్రమోడీకి దక్కిందన్నారు. ప్రపంచంలో ఐదో సంపన్న దేశంగా భారతదేశాన్ని ఉంచిన ఘనత ప్రధాని మోడీది అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటిల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలతో పాటు కరువు వచ్చిందన్నారు. దేశానికి నరేంద్రమోడీ పాలన శ్రీరామరక్ష అని, మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత విషయంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శమన్నారు. తెలంగాణను అప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే, ఇప్పుడు రాహుల్‌గాంధీ టీం దోచుకుంటుందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లతో దేశంలో మళ్లి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## వ్యాపారులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృాఎద్ధికి సహకరించాలి : కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 31): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులు అందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృా ఎద్ధికి సహకరించాలని కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార లైసెన్స్ తీసుకోకుండా పలుమార్లు కార్యాలయ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న పలువురు వ్యాపారులకు హెచ్చరిక నోటీసులు జారీ చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు ట్రేడ్ లైసెన్సులను తీసుకొని మున్సిపాలిటీ అభివృాఎద్ధి కి పాటుపడాలని సూచించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తుగా వ్యాపార లైసెన్సులు రెన్యువల్ చేసుకున్న పలువురు వ్యాపారులను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,ఇ.ఇ హరీష్, భానుమతి, రోజా, కార్తీక్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేట, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ సమావేశాన్ని విజయవంతం చేయండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 31 )పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాగర్ కర్నూల్ రోడ్ ఏసిఆర్ గార్డెన్స్ అచ్చంపేటలో నిర్వహించనున్న అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు, సిడబ్ల్యూసి ప్రత్యేక అహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృాఎష్ణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విభాగం ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు అయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు మానయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సురేందర్, రామకృాఎష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో దేవేందర్‌గౌడ్ పేరు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి31): నగరంలోని విశాఖ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలోని గేట్‌కు మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ ఉంది.తూళ్ల దేవేందర్‌గౌడ్ మేడ్చల్ అసెంబ్లీ నుండి టిడిపి నుండి వరసగా మూడు సార్లు గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోం , సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు.2003లో స్టేడియం నిర్మాణ కోసం శంకుస్థాపన చేశారు.ఆయన చేసిన సేవలకు గుర్తుగా 5వ గేట్‌కు దేవేందర్‌గౌడ్ పేరు పెట్టారు.

## బ్యాగరి కాపర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాదే సత్తయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): తెలంగాణ మాల బ్యాగరి కాపర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కందుకూరు గ్రామానికి చెందిన గాదే సత్తయ్యను ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నకేశవులు సమక్షంలో కమిటీ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గాదే మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదే కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ...తెలంగాణ మాల బ్యాగరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పెన్షన్లు అందజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ హెల్త్ కార్డులను అందజేయాలని, ప్రమాదంలో చనిపోయిన వారికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణ దహన సంస్కారాలకు మండల రెవెన్యూ అధికారి ద్వారా 20 వేలు అందజేయాలని, ప్రతి కాటి కాపరికి 25 వేతనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందజేయడమే లక్ష్యం - జల్ పల్లి సబ్ స్టేషన్‌లో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన విద్యుత్ అధికారులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్31):ఎండాకాలంలో ఉష్ణోగ్రతను అధిగమించుట కొరకు వినియోగదారులకు అంతరాయం లేకుండా మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందజేయడమే లక్ష్యం అని అన్నారు ఎస్ఈ గోపయ్య.జల్ పల్లి సబ్ స్టేషన్ లో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా 8(ఎంవీఏ) గా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి,12.5 (ఎంవిఏ) ట్రాన్స్ఫార్మర్ ను అమర్చడం జరిగిందన్నారు.వేసవిలో అధిక విద్యుత్ వినియోగించిన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.ట్రాన్స్ఫార్మర్ అమర్చడంలో జల్ పల్లి సిబ్బంది, ప్రజలకు విద్యుత్ అంత రాయం లేకుండా ఏడు గంటలలో విజయ వంతంగా పూర్తి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ రాజారాం రెడ్డి,ఏడిఈ కెవిఎన్ రెడ్డి, పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్య నారాయణ,మహమ్మద్ ఆసిఫ్, ఆరిఫ్, కాంట్రాక్టర్ రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సూర్య



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం...

- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి
- టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి





మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 31)ః కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, మేడ్చల్ లీగల్ సెల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, వార్డ్ ఇంచార్జ్ రంజిత్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఐదు గ్యారెంటీలు విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సి ఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో ప్రజలు తమ గోడును వినిపించేందుకు, తమ సమస్యలు తీరేందుకు,కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మార్గమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాత్రమే సాధ్యమని దృఢంగా నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకొస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని నమ్మకాన్ని,తమ సమస్యలు పరిష్కరిస్తామని భరోసాను కల్పిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా పార్టీలో చేరే నాయకులందరూ కొత్త పాత అని తేడా లేకుండా కలిసి మెలిసి సమిష్టి కృషి తో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని తుంగతుర్తి రవి అన్నారు. పీర్జాదిగూడ 2వ డివిజన్,11వ డివిజన్, 25వ డివిజన్లలో నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



కట్ట వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 31) : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సత్య సాయి నగర్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీలో చైర్మన్ మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనలో భాగస్వాములు కావాలని, రోడ్లపై చెత్త వేయకుండా ఇంట్లోనే తడిచెత్త పొడిచెత్త వేరుచేసి మున్సిపాలిటీ చెత్త బండిలో వేయాలని సూచించారు. వేసవి కాలంలో నీటి సమస్య, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయల కల్పనకు పెద్ద పీటవేస్తున్నామని తెలిపారు. దశల వారిగా సమస్యలన్ని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం లక్ష్మీ నగర్ కాలనీలో మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్న కట్ట వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకటేశ్వర్లు, మదనయ్య, మల్లేష్, సూపర్ వైజర్ గాంధారి అశోక్, బిల్ కలెక్టర్ వినయ్, వాటర్ మెన్ శ్రావన్, ఎలక్ట్రీషన్ జిలాని, కాలనీ వాసులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు




కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులు

యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః తాండూరు ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వివిధ గ్రామల మాజీ సర్పంచ్లు అచ్యుతాపూర్ మసుదన్ రెడ్డి,రాఘపూర్ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి మాజీ ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు 300 పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని అన్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రోజు రోజుకు తిరుగులేని బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నవారిని ఆహ్వానించి వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, ఆర్బిఎల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోషన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

## సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 31): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య కోరారు. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ పరీక్ష రాసేందుకు సిద్ధం అవుతున్న పేద నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షనీయం అన్నారు. కొడంగల్ ప్రాంతంలో పేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగులు ఉన్నారని, వారందరు డీఎస్సీ పరీక్షకు సమాయత్తం అవుతున్నారన్నారు. టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు ఉద్యోగం సాధించేందుకు డీఎస్సీ ఉచిత కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# యూనియన్ బ్యాంక్‌కి మంచి సేవలు అందించారు : మేనేజర్ జిషాన్



రిటైర్మెంట్ పొందిన బిచ్చయ్య ను సన్మానిస్తున్న బ్యాంకు మేనేజర్

కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 31)ః కోటపల్లి యూనియన్ బ్యాంక్ లో గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్న అటెండర్ బుచ్చయ్యను స్థానిక మేనేజర్ జిషాన్ అభినందించారు. ఆదివారం ఆయన రిటైర్డ్ మెంట్ కార్యక్రమాన్ని స్థానిక యూనియన్ బ్యాంకులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికారి రాజేశ్వర చారి హాజరయ్యారు. గత 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని రిటైర్మెంట్ పొందిన బిచ్చయ్య వినోద దంపతులకు బ్యాంకు అధికారులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా బ్యాంకు మేనేజర్ జీషాన్ మాట్లాడుతూ.... గత 25 సంవత్సరాల పాటు యూనియన్ బ్యాంకులో అటెండర్‌గా పనిచేసి ఎన్నో సేవలు అందించడం చాలా సంతోషకరమని అన్నారు. బ్యాంకు పనుల్లో ఆహారమైన అనుభవం ఉన్న బిచ్చయ్య రిటైర్మెంట్ తీసుకోవడం కాస్త బాధగానే ఉందని గుర్తు చేశారు. అంతటి అనుభవం ఉన్న వ్యక్తి బ్యాంకులో ఉండడం చాలా అవసరం అన్నారు. బ్యాంకు లో ఎన్ని రోజులు ఉత్తమ సేవలు అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ నవీన్, ఆర్డిఓ రాజీవ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నవోదయాకు ఎంపికైన సాత్విక



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 31)ః మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి సాత్విక జవహర్‌లాల్ నవోదయాకు ఎంపికైంది. విద్యార్థిని ఒకటవ తరగతి నుండి 4వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదవి నవోదయా ఎంట్రెన్స్ పరీక్ష రాసి సీటు దక్కించుకుంది. తల్లిదండ్రులు ఇమ్మానుయేల్, తల్లి పూలమ్మ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ చిన్నారిని ఇబ్రహీంపట్నంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ ఇప్పించారు.

# అంబేద్కర్ కాలనీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ యూత్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏం.వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఏం.బద్రి, ప్రధాన కార్యదర్శి పి.హనుమంతు, కోశాధికారి ఎం. శ్రీనివాస్, సంస్కృత కార్యదర్శి తిరుమలేష్, క్రీడా కార్యదర్శి ఎం కృష్ణ,పత్రిక కార్యదర్శి పి.కుమార్, ప్రచార కార్యదర్శి డి.వెంకటయ్య సలహాదారులు వెంకటయ్య, చిన్న నరసింహులు, బాలకృష్ణ, రాములు, కిష్టయ్య, అంజి, హనుమంతు, నర్సిములు, బంధయ్య, బాబు ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ భూములపై ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తారా...?

- ఫిరంగినాలాను రక్షించాలని ఫిర్యాదు చేసిన వారిపై ప్రత్యేక్షంగా బెదిరింపులు
- క్షేత్రస్థాయిలో ఎం జరుగుతుందని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను హెచ్చరిస్తున్న అధికారులు
- ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తాం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 31) : ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు అన్యాక్రాతం అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని ప్రశ్నించిన వారిపై కే సులు పెడతామని శంషాబాద్ మండల అధికారులు స్వయానా తహసీల్దార్ ఫిర్యిరుదు చేసిన వారిపై, ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు దిగడం గమనార్హం. మొన్న శంషాబాద్ మండల పరిధిలోని చూదర్‌గూడ గ్రామంలో గత వైభవ చరిత్రగల ఫిరంగి నాలాను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపార దుండగులు నాలాను పూర్తిగా పూర్చేసి కబ్జాచేసి తమ యొక్క కంపెనీలకు దారులు నిర్మించుకుంటున్నారనీ.. దీనివల్ల ఫిరంగి నాలా పూర్తిగా కనుమరుగై చూదర్‌గూడ గ్రామాని చెందిన పెద్దచెరువుకు పూర్తిగా నీటి ప్రవాహం నిలిచిపోయి చెరువుకూడా పూర్తిగా నీరులేక ఎండిపోయి కనుమరుగైయే అవకాశముంద నీ.. తద్వారా చూదర్‌గూడ గ్రామానికి పూర్తిగా నీటి ఎద్దడి ఎర్పడే పరిస్థితి వుందని చౌదర్‌గూడ గ్రామస్తులు, సీపీఎం పార్టీ నాయులు కలిసి అన్యాక్రాం అవుతున్న ఫిరంగినాలాను పరిశీలించి దీనిని వెంటనే ఆపాలని సదరు కబ్జాదాలుపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత నీటిపారుదల అధికారులకు, మండల తహసీల్దారుకు వారు వివిద మాద్యమాల రూపంలో రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఇంత జరుగుతున్న ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోగా... ఫిర్యాదు చేసిన వారిపై, ఈ విషయంపై ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై, తమ సిబ్బందితో బయటికి తోసేస్తూ మీపై కేసులు పెతామని తహసీల్దారు బెదింపు చర్యలకు దిగడం హెచ్చరించడం దేనికి సంకేతమో వారే తెలుపాలి. ఫిరంగినాలాపై ఇంత జరుగుతున్న తహసీల్దారు సంఘటనా స్థలానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించక పోవడం ఆశ్చర్యయార్ధంగా వున్నది...? ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ఇలా ప్రవర్తిస్తే వ్యవస్థ ఎమౌతుందని ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నికల నియామళి ప్రకారం నా అనుమతి లేకుండ మా కార్యాలయానికి ఎలా వస్తరని మీపై కేసులు నమోదు చుయిస్తామని సదరు ఫిర్యాదుదారులపై బెదిరింపులకు దిగడం ఎంటని వారు ప్రశించారు. భూ కబ్జాదాలను వదిలేసి మాపై కేసులు పెడతామని బెదించడం ఎమిటని ప్రశ్నించారు. ఇలాంటి అధికారులు మకొద్దని ఇలాంటి వారి వల్ల శంషాబాద్‌లో ప్రభుత్వ భూములకు రక్షణ వుండదని ఎమ్మార్వో కార్యలయం ముందు బైఠాయించి కొంతసేపు ధర్యాకు దిగడం అలోచించాల్సిన విషయం. సదరు తహసీల్దారుపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసామని నినాదాలు చేయడం జరిగింది. ఇప్పటికూనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్పందించి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను జలవనరులను, కుంటలను కపాడాలని విన్నవించారు. లేదంటే ఈ వనరులన్నీ కగితాలకే పరిమితమైయే దుర్బర పరిస్థితి ఏర్పడుతుందని ఫిర్యాదుదారులు అంటున్నారు.




శంషాబాద్ సీపీఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్ ఈ విషయంపై మాట్లాడతు... ప్రభుత్వ భూములకు రక్షకులుగా వుండాల్సిన అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలికినట్లుందన్నారు. అన్యాక్రాంతమౌతుందని ఫిర్యాదు చేసిన వారిపై ప్రభుత్వ అధికారులే ప్రత్యేక్ష బెదింపు హెచ్చరికలు చేయడం ప్రజాత్వయంయలో అంతవరకు సమంజసమో ప్రజలు గమనించాలన్నారు. అధికారులు ప్రజలకోసం పనిచేస్తున్నారా...లేక ఇంకెవకోసమా...?అని ఆయన ఈసందర్భంగా ప్రశ్నించారు. అధికారుల తీరు మారకపోతే ప్రజా సమస్యలపై విచారణ చేయకపోతే సీపీఎం పార్టీ తరఫున జిల్తా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# దెబ్బడగూడలో ఘనంగా ఈదమ్మ బోనాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన తీగల అనితారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో ఆదివారం ఈదమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆకాంక్షించినట్లు తెలిపారు.

# చల్లా నర్సింహారెడ్డికి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డికి ప్రభుత్వం అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు,మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులు కె.మోహన్ నాయక్, జానియా నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు.

# రంజాన్‌లో ఈతర్ సువాసనలు

నూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ కుటుంబం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్31):రంజాన్ మాసంలో ముస్లింలుఎక్కువగా ఈతర్ (అత్తరు)ను వినియోగిస్తుంటారు.నూట ఇరువై ఆరు సంవత్సరాలు గా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలు పంచుతోంది.రంజాన్ మాసంలో ఈతర్ ను ఇష్టపడని వారుండరు. ప్రస్తుతం ఈతర్ వినియోగంపై అన్ని వర్గాల వారు ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల పండుగలు, పెళ్ళిళ్ల సీజన్ లో వీటి విక్రయాలు భారీగా జరుగుతున్నాయి. దీనిని బట్టి ఈతర్ ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఖనోజ్ లో ఈతర్ ఎక్కువగా తయారు అవుతుంది. ఇది ఎంతకాలం భద్రపరిస్తే అంత సువాసన వెదజల్లుతుంది. దర నిలువ ఉన్న కాలాన్ని బట్టి ఉంటుంది. నకిలీ ఈతర్ ను వాసన చూసి చెప్పేయొచ్చు. వీటిని తొలుత చేసిన కుప్పిలతో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా చేస్తారు.ప్రస్తుతం అల్యూమినియం పాత్రలో వినియోగించే వారు.ఇప్పుడు గాజు పాత్రలు మంచివే అయినా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో ధ్వంసమయ్యే అవకాశం ఉంది. అందుకనే తోలు లేదా అల్యూమినియం పాత్రల్లో ఎక్కువగా రవాణా చేస్తారు. కొందరికి ఈతర్ వాడకం తెలియడం లేదు. సమయం కాని సమయంలో ఒంటికి వస్తే ఆనారోగ్యాల బారిన పడతారు. వేసవి కాలంలో ఖస్, ఇత్రిఫిల్ సువాసనను ఇస్తూ చల్లదనాన్ని అందిస్తాయి. చలి. వర్షాకాలాల్లో సమా మాతుల్, అంబర్, హిన్, జాఫ్రాన్, మిష్, దహనుల్ ఊద్ వంటి ఈతర్లు వాడాలి. ఇవి వెచ్చదనాన్నిస్తాయి.::ఈతర్ లో అనేక రకాలున్నాయి.::వాటిలో జన్నతుల్ ఫిర్ దౌస్ , పహడిపూల్, హరా గులాబ్, అరుస, నౌషాద్,సమామాతుల్, అంబర్, హి, జాఫ్రాన్, మష్, దహనుల్ ఊద్, కచ్చికలి, మొగ్రా ముఖ్యమైనవి. కృత్రిమంగా తయారు చేసేవి ఎన్ని ఉన్నా అవి పెట్టిన మరుక్షణమే వాసన రాదు. అసలు సిసలైన ఈతర్ అంటే ఒకసారి పూసుకున్నాక రెండు, మూడు సార్లు దుస్తులు ఉతికినా దాని సువాసన తొందరగా పోదు.::నాణ్యతను బట్టి ధర::ఈతర్ ధర సువాసన, నాణ్యతను బట్టి చిన్నపాటి సీసాకు రూ యాభై నుంచి ఆపైనఉంటుంది.నాణ్యమైన ఇతర్లు రెండు వందల నుంచి ఇరువై వేలవరకు ఉంటుంది గుళజార్హౌస్ సమీపంలో హైదరాబాద్ పెర్ఫ్యూమ్మర్స్‌యజమానూలు శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం 1896లో పురం దాసజీ ఇతర్ విక్రయలు ప్రారంభించిగా ఆ తర్వాత వారి కుమారులు రంచోర్ దాస్, సురేందర్ ప్రసాద్ లు ఇతర్ విక్రయించగా ప్రస్తుతంశైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలునూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఈతర్. తయారు చేస్తూ షాపులో విక్రయిస్తుండడమే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు.నాణ్యమైన ఈతర్ తయారు చేస్తుండడంతో వీరి పేరు ప్రపంచ ఇతర్ ప్రముఖు లా జాబితాలో ఉన్నారు. హైదరాబాద్ లో వీరి వద్ద నాణ్యమైన ఇతర్ లభిస్తుందని ఆ పుస్తకంలో నమోదై ఉంది.

# అనుమానాస్పందంతో ఓ వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) ః అనుమానాస్పదంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన అబ్దుల్ షేక్ మహ్మద్(50) బొమ్మలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడు. గత ఐదేళ్ల క్రితం మహమ్మద్ భార్య చనిపోవడంతో షాద్‌నగర్ జేపీ దర్గా వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడేళ్ల నుండి మహమ్మద్ తన కుటుంబాన్ని వదిలి అదే గ్రామానికి చెందిన బీబీబేగం, రజియాబేగం, జియాగూడకు చెందిన ఖాదర్లతో కలిసి వివిధ జాతర్లలో బొమ్మలు అమ్ముకుంటూ వారితో కలిసి జీవిస్తున్నాడు. గత రెండు నెలల క్రితం మహమ్మద్ బీబీ బేగం, రజియాబేగం, ఖాదర్లతో కలిసి చేవెళ్లకు వచ్చారు. చేవెళ్లలోని సీపీఐ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో కల్లు, మద్యం సేవించి మహమ్మద్ తను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే పడుకున్నాడు. రాత్రి 9ః30గంటల సమయంలో అద్దెకు ఉంటున్న ఇంటి వెనుకాల మహమ్మద్ మృతదేహం ముక్కులో నుంచి రక్తస్రావం జరిగి దుప్పటితో చుట్టి ఉంది. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర డైరీ డెవలెప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రమేష్, నర్కుడ ఎంపీటీసీ అశోక్, బంగారం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్, బషీర్, కొమురయ్య, సిహెచ్ శేఖర్ యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, దేవేందర్, రాకేష్, సత్యం, సంజు, మహేష్ యాదవ్, శ్రీరాములు, నాగేష్, కిరణ్, సిద్దు, విజయ్, రఘు, శివ యాదవ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అద్వర్యంలో జోరుగా ఇఫ్తర్ విందు

## హాజరైన స్పీకర్, ముస్లిం సోదరులు



విందులో పాల్గొన్న స్పీకర్,ఎమ్మెల్యేలు, ఎంపీ.



విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు.

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 31)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు తాండూరులో పెద్ద ఎత్తున ఇఫ్తర్ విందును ఏర్పాటు చేశారు. పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో జోరుహోరుగా ఈ ఇఫ్తర్ విందును ఏర్పాటు చేశారు. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ ఇఫ్తర్ విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా మనోహర్ రెడ్డి ముస్లిం సోదరుల కోసం ఇఫ్తర్ విందు ఏర్పాటు చేస్తుంటారు. ఈ సారి తాండూరులో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్,మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఐన పట్నం మహేందర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి,ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహరాజ్ తోపాటు పార్టీ సీనియర్ నేతలైన: మురళీకృష్ణ గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్ తోపాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు పెద్దలు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్‌గృహకల్ప కాలనీలో కార్డెన్ సర్చ్

● తనిఖీలలో 38 ద్వి చక్ర వాహనాలు, 07 ఆటోలు, ఒక కార్ సిజ్ ● డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి




కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



సీజ్ అయిన వాహనాలు

వికారాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 31)ః జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల దృశ్య జిల్లాలో ఎక్కడ కూడా అవంఛానియమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో 80 మంది పోలీస్ అధికారులతో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... అనుమానం కల్గిన వ్యక్తుల ఆధార్ కార్డ్స్, అనుమానస్పదమైన పరిసరాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇట్టి తనిఖీలలో 38 ద్వి చక్ర వాహనాలు, 07 ఆటోలు, ఒక కార్ ను సిజ్ చేయడం జరిగిందని తెలిపారు. సిజ్ చేసిన వాహనాల యజమానులు వాహనాలకు సంబందించిన సరైన పత్రాలను చూపించి తీసుకొని వెళ్ళవచ్చు అని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని 13 మంది ఎస్ఐ లు, 03 ఏఎస్ఐలు, 10 మంది హెడ్ కాన్స్టేబుల్ లు,29 మంది పోలీస్ కాన్స్టేబుల్‌లు తదితరులు పాల్గొన్నారు.

# లెక్చరర్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన లెక్చరర్స్ కాలనీ సంక్షేమ సంఘం

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 31)ః లెక్చరర్స్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం బి.రాజీ రెడ్డి, ఎం.సుఖఃదేవ్ నాయక్ లు పోటీ పడగా కాలనీ సభ్యుల్లో మొత్తం 88 ఓట్లు పోల్ కాగా బి.రాజిరెడ్డికి 56 ఓట్లు, ఎం.సుఖ్ దేవ్ నాయక్ కు 31 ఓట్లు పోలయ్యాయి. అత్యధిక ఓట్లు కైవసం చేసుకున్న బి.రాజిరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇదే ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపాధ్యక్షులుగా బి.రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎ.నరేందర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ రహీం, కోశాధికారిగా ఐల రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పనకు కృషితో పాటు సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతూ కాలనీ సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను 4వ వార్డు కార్పొరేటర్ కొత్త ప్రవంతి కిశోర్ గౌడ్, కాలనీ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు.



స్థానికేతరులు గెలుసుడు...

# అభివృద్ధిని మరుసుడు

గాజులరామారం మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 125 – గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఆధ్వర్యంలో శనివారం పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ కొడంగల్ లో ఓడి గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో గెలిచిన రేవంత్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు ఎంత వెచ్చించారో ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానికంగా ఓడిన నేతలు స్థానికేతర ప్రాంతాలైన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గెలవడం, అభివృాఎద్ధిని మరవడం పరిపాటిగా మారిందన్నారు. గత పదేళ్ల కాలంలో నగరాభివృాఎద్ధి కేవలం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతోనే జరిగిందని, ఒక్క రూపాయి కూడా ఎంపీ నిధుల నుంచి వెచ్చించి అభివృాఎద్ధి చేసిన పాపాన ఈ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు పోలేదన్నారు. అసలు హుజురాబాద్ లో ఓడిన ఈటెల రాజేందర్ కు, చేవెళ్ల వాస్తవురాలైన పట్నం సునీతా మహేందర్ రెడ్డిలకు మల్కాజ్గిరితో ఏం సంబంధం...? అసలు వాళ్లకు మల్కాజ్గిరి లోని సెగ్మెంట్లలో నెలకొన్న సమస్యలపై అసలు అవగాహనే లేదన్నారు. మరో మారు వీళ్లను గెలిపిస్తే హెలికాప్టర్లలో వచ్చి హాయ్... భాయ్ లు చెప్పి వెళ్లిపోతారే గాని ప్రజా సమస్యలను పరిష్కరించే సత్తా ఈ రెండు పార్టీలకు, ఆ పార్టీ నాయకులకు లేవన్నారు. అదే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు, మన మధ్య ఉంటూ మన అభివృాఎద్ధి కోసం పనిచేసే వ్యక్తి అని, ఇప్పటికే గత 20 ఏళ్లుగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో ఉన్న నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే కేంద్రంతో కొట్లాడి మరిన్ని నిధులు తెస్తాడని, మన ప్రాంతాన్ని మరింత అభివృాఎద్ధి చేసుకోవచ్చన్నారు.

**వివేకన్నను దీవించినట్లే నన్ను దీవించండి : రాగిడి...**

అనంతరం మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లగా నేను ప్రజా క్షేత్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ నిత్యం ప్రజల్లోనే ఉన్నానన్నారు. వివేకన్నను దీవించి రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో ఎలా గెలిపించారో... మరో మారు నన్ను నీ సోదరుడిగా, మీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా భావించి దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఇంట గెలవక రచ్చ గెలవాలనుకునే నాయకులకు ప్రజలు రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, గోవర్ధన్ రెడ్డి, మహేష్, నవీన్, ప్రవీణ్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః కార్వాన్ జియాగూడలోగల హనుమాన్ మఠ్‌లో శనివారం పంచముఖి హనుమాన్ సేవా దళ్ జియాగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు పాల్గొని మఠంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హను మాన్‌జీ మహరాజ్ ప్రత్యేకంగా ఆయనను ఆశీర్వదించగా,నిర్వాహకులు మహేం దర్ గుల్లపల్లి ఆయనను శాలువాకప్పి ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా, రామేశ్వర్ మిశ్రా, పవన్ గౌర్, సర్దార్ గుర్‌మీత్‌సింగ్,రాహుల్,విజయ్‌కుమార్, జస్వంత్,వెంకట్, పవన్ ఇండోరి యా, పురుషోత్తం,పూజారి శంకర్‌జీ,దీపక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డిని సత్కరించిన సంఘ సేవకుడు రిథేష్ జాగిర్దార్.....

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఏన్నికలను దృష్టిలో పెట్టుకుని, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గం లోక్‌సభ ఏన్నికల అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో సంఘ సేవకులు రిథేష్ జాగిర్దార్,దినేష్ గోసర్‌లు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి సతీమణి జి. కావ్యరెడ్డి కాచిగూడలోని శ్రీరామ ఏన్‌క్లేవ్ అపార్టుమెంట్‌కు ఏన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన సంధర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు.

## క్యాపిటల్ పార్కులో థీమ్‌తో ఎఫ్‌కేఫ్ అండ్ బార్ ప్రారంభం

హైదరాబాద్,మేజర్ న్యూస్: మాదాపూర్ లోని క్యాపిటల్ పార్కులో అత్యాధునిక థీమ్ తో ఎఫ్ కేఫ్ అండ్ బార్ శనివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ కేఫ్ అండ్ బార్ యొక్క గ్రాండ్ లాంచ్తో కేఫ్ లైఫ్ అండ్ బార్ ఎంటర్టైన్మెంట్ యొక్క కొత్త తరుణాన్నికి వేదికను ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషిస్తున్నాం అని ఎఫ్ కేఫ్ అండ్ బార్ నిర్వహకులు రవి కిరణ్ తెలిపారు.హైదరాబాద్ లో మొట్టమొదటి సారి వినూత్న కాన్సెప్ట్ తో ఉంది,మంచి అనుభూతిలో మునిగి పోయేలా చేస్తుంది. ఎఫ్ కేఫ్ ఎక్కువగా ఇష్ట పడేవారికి మంచి అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. ఇక్కడ ప్రపంచ స్థాయి ఆతిథ్యంతో కొత్త కొత్త థీమ్స్ తో వినూత్న ఏర్పాటు చేశాం అన్నారు. ఎఫ్ కేఫ్ అండ్ బార్ హైదరాబాద్ యొక్క కేఫ్ లైఫ్ వారికి మ్యూజిక్ తో పాటు మంచి ఫుడ్,పల్సేటింగ్ బీట్లు, రుచికరమైన పానీయాలు అద్భుతమైన వంటకాలను అందిస్తుంది. ఈ వేదిక పార్టీ ఔత్సాహికులు సెలబ్రిటీలకు మంచి పార్టీ ప్లేస్ అని తెలిపారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దాం

- సిపిఐ పార్టీ పిలుపు కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుదాం..
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి... కార్యకర్తలకు పిలుపునిచ్చారు




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 31): కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం, మోడీ ప్రభుత్వరంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజి రవీంద్ర చారి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చందనా నగర్ బుడగ జంగం కమ్యూనిటీ హాల్లో భారతీయ కమ్యూనిస్టు మహాసభ సమావేశం నిర్వహించారు. అదేవిధంగా బాలాపూర్ మండల భారతీయ కమ్యూనిస్టు పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పి రాజు అధ్యక్షతను వహించారు. మహాసభ సమావేశానికి ముఖ్య అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజి రవీందర్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆందోజి రవీందర్ చారి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి కార్పొరేట్ల చేతిలో పెట్టి వారికి మెయిల్ చేస్తూ పేద ప్రజలపై బారాలు మోపుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి పేదవాళ్లు మరింత పేదవాళ్ళుగా ధనికులు మరింత ధనికులుగా అయ్యేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని దానికి వ్యతిరేకంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలని, బిజెపిని ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బాలాపూర్ మండలం లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, నూతన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,శంకరయ్య, దశరథ్ చవ్వనాయక్,అంజయ్య, రామస్వామి, యాదమ్మ, వీరస్వామి శివ మహేశ్వరి, 21 మంది నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పోస్టులపై నిఘా

- రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం
- ప్రజల మనోభావాలకు దెబ్బతీసేలా పోస్టులు పెడితే సహించేది లేదు
- మేడ్చల్ డీసీపీ నీతిఖా పంత్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 31) : సోషల్ మీడియాలో విద్వేషకర తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసిన ఫోటోలతో పాటు రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నితిఖా పంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా ఏర్పాటు చేయడం జరిగిందని సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ప్రజలు ఎవరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసిన వారి సమాచారాన్ని మేడ్చల్ డీసీపీ వాట్సాప్ నంబర్ 8712663035కు తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత వారి యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని డీసీపీ నితిఖా పంత్ హితువు పలికారు.

# నాటుసారా తయారు చేయడం నేరం.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



నాటు సారాయి తయారి స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 31): నాటు సారా తయారు చేయడం నేరమని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ శాఖ రంగారెడ్డి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్ హెచ్చరించారు. ఆదివారం రంగారెడ్డి డివిజన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం ఎన్ఫోర్స్ టీం, డీటీఎఫ్ వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూర్, మోమిన్‌పేట్, వికారాబాద్ సర్కిల్ సీఐలు, ఎస్ఐలు,



సిబ్బంది కొడంగల్ మండలంలోని మైసమ్మ, భోజనగడ్డ, బుగ్రితండా, నంద్యనాయక్, ఎల్జీ, కిష్టనాయక్ తండాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆయా తండాల్లో 13 లీటర్ల నాటు సారాయి, 800 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. ఆరుగురిపై కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొడంగల్ సర్కిల్ ఎక్సైజ్ సీఐ వెంకటేశం మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నాటుసారాయి, నల్లబెల్లం పానకంను అమ్మినా, తయారు చేసేందుకు ఉపయోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా ఆరోగ్యాన్ని హాని కలిగించే మత్తు పానీయాలు తయారు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లయితే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడేదెవరు

- అధికారులు బోర్డు పెట్టి భూమిని మరిచినట్టుంది



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 31) : ప్రభుత్వ భూమిలో అధికారులు బోర్డు నాటి భూమిని మరిచినట్టుగా కనిపిస్తుంది. మూడు చింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు పక్కన సర్వేనెంబర్.175 లో దాదాపు ఒక ఎకరం పైగా ప్రభుత్వ భూమి కలదు. అయితే అందులో నుంచి రాకపోకలు జరుగుతున్నాయి, ప్రభుత్వ బోర్డు చుట్టు ముట్టు నిర్మాణం చేసే పాత పరికరాలు, చెత్తాచెదారం అందులో వేయడం జరుగుతుంది. రాను రాను ప్రభుత్వ బోర్డ్, భూమి కనుమరుగయ్యే పరిస్థితి గోచిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడుకోవాల్సింది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేశపావుల వినోద్ కుమార్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 31): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ ఆదివారం కలిశారు. సీఎంను నగరంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వినోద్ పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అరుణాచల్ సేవా సమితి చలివేంద్రం ఏర్పాటు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 31)ః ఎండాకాలం తాగునీటికి ఇబ్బందిలేకుండా మణికొండ మున్సిపల్‌లోని ఆంధ్రబ్యాంక్ బస్ స్టాప్ సర్కిల్‌లో అరుణాచల్‌సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుచేయడం ఎంతో హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, అరుణాచల్ సేవా సమితి సభ్యులు బద్రి, నాయకులు బి.శివకుమార్, ప్రతాప్‌రెడ్డి, జె.రాములు, సి.సంగీత, రమణ, లవకుమార్, జగదీష్, ప్రవీణ్, వంశీ, నాగరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో వైభవంగా కొనసాగుతున్న శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 31 )మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అర్చకులు నవీన్ శర్మ బృందంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి పూజ హోమం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో ఆకుతోటపల్లి గ్రామంలో ఆధ్యా త్మిక శోభ సంతరించుకుంది. వివిధ గ్రామాల నుండి బంధువుల రాకతో ఆకుతోటపల్లి గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. ఉదయం హోమం కార్యక్రమంలో సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వల్లబ్దాస్ వీరేష్ గౌడ్, కొప్పుల శేఖర్ గౌడ్, శ్రీను గౌడ్, రవి గౌడ్, వల్లభుదాసు తిరుపతి గౌడ్, బాలరాజు గౌడ్, కర్నాటి కృాఎష్ణ గౌడ్, వి. నారాయణ, శేఖర్ గౌడ్, మారుపాకుల నర్సింహ గౌడ్, కృాఎష్ణ గౌడ్, బాల స్వామి గౌడ్, శ్రీను గౌడ్, మహేష్ గౌడ్, మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః దోమ మండలపరిధిలో ని పాలేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బచ్చిగారి మంజుల అనారోగ్యం కారణంగా శనివారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, జడల చంద్రయ్య, తిరుపతి గౌడ్, వెంకటరెడ్డి, శివకుమార్, వెంకటేష్, దస్తగిరి,మహేష్, భాను ప్రకాష్, వెంకటయ్య, చంద్రయ్య, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.